

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 18, జూన్ 2025 పేజీలు - 8

## పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం, పురోహితులు కల కోట కార్తికాచార్యులు, అర్చకులు ఆరుట్ల అనిల్ కుమారాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగేశ్వరుడిని కొలిచి చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

## 19న రాష్ట్ర దేవాలయ ఉద్యోగుల సమావేశం

వివరాలు 8లో

# నేర సమీక్షా సమావేశం

### - సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశం

### - జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్





**నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ప్రతి అధికారికి సి.సి.టి.యన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవిలు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, సైన్ బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. హైవే రోడ్లను కలుపుతూ ఉండే లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్స్ వేయించడం, రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలిగించే విధంగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్‌లో లోపాలున్నట్లయితే నేషనల్ హైవే స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రమాదాల నివారణ కృషి చేయాలని అన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు మిగతా 2లో

# సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### - అదనపు కలెక్టర్ భాస్కర్ రావు




**భువనగిరి జిల్లా బ్యూరో**

వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వచ్చే మూడు నెలలు జాగ్రత్తగా ఉంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజున కలెక్టరేట్ సమావేశం మందిరంలో మెడికల్, మండల పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ, రెసిడెన్షియల్ పాఠశాలల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముందస్తుగా ప్రణాళికలను రూపొందించుకొని అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు అందుబాటులో ఉంటూ పిచ్చి మొక్కలను, వాటర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికపుడు శుభ్ర పర్చాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బి.సి మైనారిటీ, కె.జి.బి.వి హాస్టల్స్‌లో మంచి నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేసి శుభ్రపరచాలన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే- డ్రై డేగా పాటించాలన్నారు. ప్రతి గ్రామాలలో దోమల నివారణ కోసం ఫాగింగ్ స్ప్రే చేయాలన్నారు. ముందస్తుగా ఆయిల్ బాల్స్ ను తయారు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. మురుగు నీటి నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయడం ద్వారా దోమల నివారణ అరికట్టవచ్చన్నారు. వాటర్ ట్యాంకుల పై కప్పు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మెడికల్ సిబ్బంది, మండల పంచాయతీ అధికారులు సమన్వయంతో గ్రామంలో ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాలలో మంచినీటి సహాయకులు అందుబాటులో ఉండి మంచి నీటిని క్లోరినేషన్ చేసి, ట్యాంకులలో స్వచ్ఛమైన మంచి నీరును ట్యాంకులలో నింపాలన్నారు. ప్రతి గ్రామంలో ఆర్.ఓ ప్లాంట్ ఉన్నందున మంచినీటి కోసం ఆర్.ఓ ప్లాంట్ వాటర్‌ను ఉపయోగించుకోవాలన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ మిగతా 2లో

## స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారి తిరువీధి ఉత్సవ సేవ

**భువనగిరి జిల్లా బ్యూరో**

ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామి వారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.



# కుర్రారంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

## ఎంఈఓ రమేష్




రాజపేట, మేజర్‌న్యూస్ : ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ డే, జూన్ 17ను విభిన్న ప్రతిభావంతులను (దివ్యాంగులను) బాలికలను గుర్తించడం, వారిని పాఠశాలలో చేర్పించడంలో భాగంగా బడిబాట కార్యక్రమం మంగళవారం రాజాపేట మండలం కుర్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ పి.లింగారెడ్డి, రాజపేట మండల ఎంఈఓ చందా రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు దివ్యాంగుల విద్యార్థుల పట్ల ప్రేమ భావంతో ఉండాలని ప్రతి రోజు కుటుంబ సభ్యుల వలె కలిసిమెలిసి ఉండాలని, ప్రైవేట్ స్కూల్ బస్సుల వారు దివ్యాంగ విద్యార్థులను భవిత సెంటర్ కు చేర్చడంలో సహాయ పాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటి రెడ్డి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నరసింహ,ఉపాధ్యాయులు పరమేశం, స్పెషల్ ఎడ్యుకేటర్ శివరాజు, విభిన్న ప్రతిభావంతుల పిల్లలు వారి తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

## కాంగ్రెస్ నేత యువ నాయకుడు బూడిద నాగరాజు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణను చూసి ఓర్వలేక కొంత మంది రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేకనే కొందరు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే మంచిదని యాదగిరిగుట్ట పట్టణానికి చెందినయువ నాయకులు బూడిద నాగరాజు, కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ అసత్య ప్రచారాలతో ఎమ్మెల్యేపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకోమని, అలాంటివారి పై చట్టపరంగా ముందుకెళ్తామని హెచ్చరించారు. వ్యక్తిగతమైన దూషణాలు, నిరాదరణమైన ఆరోపణలు మానుకోవాలన్నారు. ఎమ్మెల్యే అయిలయ్య నిత్యం ప్రజల్లో ఉండి పని చేస్తున్నారని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తారన్నారు. బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న బీసీ ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం మానుకోవాలని, లేనిపక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. మా నాయకుని పై నిందలు వేస్తే ఊరుకోమని తెలిపారు.

# నేర సమీక్షా సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయిని ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా క్రయ విక్రయాల పైన, జూదం, పి.డి.యస్ అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనాన్ని మంచి కండీషన్లో ఉండే విధంగా జాగ్రత్తగా చూసుకోవాలి అని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ వాహనాలను తనిఖీ కార్యక్రమంలో అన్నారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో గల వాహనాల నిర్వహణ లోటు పాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ, క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారికి తెలియజేశారు.వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లను ఆదేశించారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంల మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించాలని అన్నారు.ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహన వేగం పరిమితికి లోబడి నడపాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మౌనిక, అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ కొలను శివరాం రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ, సి.ఐలు, యస్.ఐలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం

## - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు

భువనగిరి జిల్లా బ్యూరో




ప్రవేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్న మండల, జిల్లా విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే ప్రైవేటు పాఠశాలలో ప్రారంభించడం సిగ్గుచేటు, విద్యా హక్కు చట్టాన్ని ప్రకటబంధిగా అమలు చేయాలని అనుమతులు లేని పాఠశాలను గుర్తించి గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు అన్నారు. మంగళవారం భువనగిరి జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థలకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది అనంతరం అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్లో ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో పుట్టగొడుగుల ప్రైవేటు విద్యాసంస్థల రోజుకు పుట్టుకొస్తున్నాయని ప్రైవేట్ విద్యాసంస్థల విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ గురు చేస్తున్నారని స్కూల్లోనే టైం,పుస్తకాలు ఇతర వస్తువులు అమ్ముతూ విద్యా వ్యాపారం కొనసాగిస్తున్నారని, అనుమతి లేని ప్రవేట్ విద్యాసంస్థలు జిల్లాలో అనేక ఉన్నాయని వారిని చూసి చూడనట్లుగా వివరిస్తున్నారని ఆ పాఠశాల పై గుర్తింపు రద్దు చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థలపై జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని జిల్లాలో విద్యాహక్కు చట్టాన్ని అమలుచేసి పాలకొల్లు ప్రభుత్వ పాఠశాలను బలోపేద చేయాల్సిన ప్రభుత్వం మరోవైపు ప్రైవేటు విద్యాసంస్థలను ప్రారంభించడం సిగ్గుచేటు అని, ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులు నియంత్ర చట్టం తీసుకురావాలని ఫీజుల దోపిడీని అరికట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్ జిల్లా సహాయ కార్యదర్శి తెగుళ్ల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు నేహాల్ బుగ్గ ఉదయ్ భవాని శంకర్, పుట్టల ఉదయ్, హిందు రాణి, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైట్ టీ షర్టు బిమూవ్ మెంట్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జాతీయ యువజన కాంగ్రెస్ ఆదేశాలమేరకు తెలంగాణ యువజన కాంగ్రెస్ సూచనల మేరకు, "వైట్ టి-షర్ట్ మూవ్'మెంట్" కార్యక్రమంలో భాగంగా 2వ వారం నేడు వికాస్ క్లబ్ ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధ ఆశ్రమంలో వృద్దులకు పండ్లను, కోడి గుడ్లు, బిస్కెట్ ప్యాకేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రాకేష్, వికాస్ క్లబ్ సభ్యులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆవరణ పరిధిలో ఉన్న చెత్త, చెదారం ఎప్పటికపుడు శుభ్రపరచలన్నారు. గ్రామాలలో డ్రైనేజ్ పైప్ లీకేజీ లేకుండా చూడాలన్నారు. వైద్య సిబ్బంది రానున్న మూడు నెలలు సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. త్రాగు నీటి పరిశుభ్రత, క్లోరినేషన్, పారిశుధ్య నివారణ వంటి అంశాలలో పంచాయతీ అధికారులు, గ్రామ నీటి అధికారులు చురుకుగా వ్యవహరించాలన్నారు. నీటి శాంపిల్ లను పరీక్షించి క్లోరిన్ స్థాయి చూడాలన్నారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ హాస్టల్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.ఓ శోభా రాణి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా వైద్య శాఖ అధికారి మనోహర్, మిషన్ భగీరథ అధికారి కరుణాకర్, జిల్లా వైద్య అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎం.పి.ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గుట్ట బిజెపి పట్టణ కార్యాలయంలో

# బీజేవైఎం నాయకులు సమావేశం




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట బిజెపి పట్టణ కార్యాలయంలో మంగళవారం బీజేవైఎం నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం ఉద్దేశిస్తూ బీజేవైఎం పట్టిన అధ్యక్షులు బోడ బుచ్చిబాబు మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సంస్కారం నేర్పియాలని మాట్లాడారు. నిన్న విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడిన తీరు సభ్య సమాజం అసహ్యించుకునేలా ఉన్నాయి. వాడు, వీడు అని, పండబెట్టి తొక్కుతా అని, బిజెపి నా కొడుకుల్లారా, అని మాట్లాడుతుండు అరేయ్ కాంగ్రెస్ నాయకులారా మేము కాదురా చిల్లరగాల్లం మీరురా చిల్లరగాళ్లు మీ బతుకేందో యాదగిరిగుట్ట మొత్తం తెలుసు రా మీరు బీజేపీ గురించి బిజెపి కేంద్ర ప్రభుత్వం గురించి మాట్లాడడం సిగ్గుచేటు యాదగిరిగుట్ట బిజెపి ఏం తీసుకొచ్చింది అంటున్నావ్ కదా రాయగిరి రైల్వేస్టేషన్ అభివృద్ధి చేసింది. మీరు ఇచ్చే ఇందిరమ్మ ఇల్లు కూడా కేంద్రం ఇచ్చినవే, త్రిబుల్ ఆర్ కూడా యాదగిరిగుట్ట మండలాన్ని ఆనుకొని వస్తుంది. అమృత స్కీం కింద 37 కోట్లు శాంక్షన్ చేసింది అంతేకాకుండా మీరు కడుతున్నటువంటి మెడికల్ కాలేజీ కూడా కేంద్రం మంజూరు చేసింది. ఈ విషయం తెలవక పిచ్చి కుక్కలగా మొరగడం కాదు కాదు సంస్కారం నేర్చుకుంటే బాగుంటుందని మీరు ఇలాగే మాట్లాడితే వచ్చే ఎలక్షన్లో ఇదే చిల్లర నాయకులు మీకు చుక్కలు చూపిస్తామని హెచ్చరిస్తున్నాం. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వాల్మీకి అజయ్, ప్రధాన కార్యదర్శి సుదగాని శివ, శివరాత్రి వంశీ, బూడిద నవీన్, వంగ శ్రీకాంత్, వినోద్, చందు, విజయ్, మధు తదితరులు పాల్గొన్నారు.

# చలో ఇందిరా పార్క్‌కు తరలిన రజక వృత్తిదారులు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి మంగళవారం రజక వృత్తిదారుల సంఘం ప్రతినిధులు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో ఉప్పలమ్మ రజక వృత్తిదారుల సహకార సంఘం మండల అధ్యక్షుడు కూసంపల్లి యాకయ్య, ప్రతినిధులు బొడ్డుపెల్లి మైసయ్య, వెంకటయ్య,కూసంపల్లి కృష్ణ, బొడ్డుపల్లి వెంకటేష్, బొడ్డుపల్లి సతీష్, బాలమ్మ, బుగ్గమ్మ ఉన్నారు.



సూర్య
www.suryaa.com



# అమ్మ మాట అంగన్ వాడి బాట



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామం లోని అంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ సిహెచ్ జ్యోతి మాట్లాడుతూ 3 సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్ వాడి కేంద్రానికి పంపించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఆటపాటల ద్వారా విద్య అందించ బడుతుందని, పిల్లలు ఆరోగ్యంగా ఉండటానికి దోహదపడుతుందన్నారు. అనంతరం అక్షరాభ్యాసంతో పాటు న్యూట్రి గార్డెన్, బాలామృతం, గుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు చింతల విజయ, సునీత, ఆయా మమత, గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** మండలంలోని చీకటిమామిడి, కిష్టాపురం గ్రామ పంచాయితీలలో



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన పిల్లలకు స్వాగతము పలుకుతు పూలు, బీలూన్లతో వారిని ఆహ్వానించారు. అంగన్ వాడీ టీచర్లు పాటలు పాడుతూ సాంస్కృతిక కృత్యాలు చేస్తూ పిల్లలను తీసుకువచ్చారు. అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సిడిపీఓ లావణ్య కుమారి, ఏసిడిపీఓ దేప వెంకటమ్మ, సూపర్ వైజర్‌లు మెడబోయిన శివేష, మిరియాల నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, మంజుల పి.విజయ, పి.శోభ తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** మున్సిపాలిటి పరిధిలోని 5,7,10 అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులకు మంగళవారం సామూహిక అక్షరా భ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. 5వ అంగన్‌వాడి కేంద్రంలో పూరె వెంకటయ్య సౌజన్యంతో చేపట్టిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో సిడిపివో వెంకటలక్ష్మీ పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులకు విద్యను బోధించడం జరుగుతుందన్నారు.తల్లిదండ్రులు 30 నెలల నుండి 60 నెలలలోపు చిన్నారులను అంగన్‌వాడి కేంద్రాలకు పంపించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు సోమమ్మ, సునీత, అంగన్‌వాడి టీచర్లు ఆకుల రజిని, ఇట్టిమళ్ల రేణుక, మీసాల నఆగమణి, వాసవివనితా క్లబ్ అధ్యక్షురాలు పొలిశెట్టి ఝాన్సీరాణి,వీరవెల్లి కొండలు, సతీష్, శ్రీను, రామ్‌నరేష్, గణేష్ పాల్గొన్నారు.



**తిరుమలగిరి :** తిరుమలగిరి మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక



అవసరాలు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య పాల్గొని సమ్మిళిత విద్య మరియు బాలికల విద్యా దినోత్సవ సందర్భంగా ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులను బడిలో చేర్పించే కార్యక్రమం నిర్వహించామని అన్నారు. సాధారణ పిల్లలతో పాటు వైవిధ్య సామర్థ్యం ఉన్న దివ్యాంగులను ఒకే పాఠశాలలో చేర్చి సమాజంలో సమగ్రంగా ఏకీభవించేలా తీర్చిదిద్దాలని, ప్రత్యేక అవసరాలు విద్యార్థులకు రీడర్, అలవెన్స్, ఫిజియోథెరఫి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, వాణి, పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : వితంతువులు జాతీయ కుటుంబ ప్రయోజనా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోచంపల్లి మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఏప్రిల్ 2017 తర్వాత భర్త చనిపోయిన వితంతువులకు ప్రభుత్వ సహాయం కింద 20,000 రూపాయలను వారి అకౌంట్లో జమ చేయడం జరుగు తుందని, ఇందుకు గాను భర్త డెత్ సర్టిఫికెట్, రేషన్ కార్డ్, ఆధార్ కార్డు,బ్యాంకు పాస్ బుక్, కుల ధృవీకరణ పత్రం మరియు దరఖాస్తుదారుని ఫోటో ఇతర పత్రాలు దరఖాస్తుకు జతపరిచి తాసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

# పెంచిన బస్‌పాస్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలి

## ఏఐఎస్ఎఫ్ మునుగోడు మండల అధ్యక్షులు గోపగోని ఉదయ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : పెంచిన బస్ పాస్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలనీ ఏఐఎస్ఎఫ్ మునుగోడు మండల అధ్యక్షులు గోపగోని ఉదయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం 20% పైగా బస్ పాస్ ఛార్జీలను పెంచిన నిర్ణయాన్ని అఖిల భారత విద్యార్థి సమాఖ్య తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు. ఈ పెంపు విద్యార్థులపై ఆర్థిక భారం పెడుతుందని, గ్రామీణ ప్రాంతాల నుండి నగరాలకు విద్య కోసం వచ్చే విద్యార్థులకు ఇది పెద్ద సమస్యగా మారిందని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు చదువుతున్న పేద విద్యార్థులకు ఇది ఎదుర్కోవడం కష్టంగా మారుతుందన్నారు. విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలన్న లక్ష్యానికి ఇది విరుద్ధంగా ఉందనన్నారు. అలాగే గత 3 సంవత్సరాల నుండి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. మరొక పక్క బస్ పాస్ ఛార్జీలు పెంచి విద్యార్థుల చదువుకు దూరం చేసే విధంగా కుట్రలు చేస్తూ, విద్యార్థుల పై లాభాల వ్యాపారం చేస్తుందనీ మండిపడ్డారు. తక్షణమే విద్యా ర్థుల భవిష్యత్తులపై దృష్టి పెట్టాలన్నారు. బస్ పాస్ ఛార్జీలు పెంపు ఉపసంహ రించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగ నిరసనలు, ర్యాలీలు చేపట్టి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

## బిజెపి మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : అర్హులైన నీరుపేద ప్రజలకు ఇండ్లను మంజూరు చేయాలనీ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో వికసిత్ భారత్ అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వికసిత్ భారత్ సంకల్ప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంతో కలిసి మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అమలు చేస్తుందని ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఈ పథకం అమలు చేస్తుందని విమర్శించారు. ప్రపంచంలో భారతదేశాన్ని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దేశంగా నాలుగో స్థానంలో నిలిపిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ గారికి దక్కిందని అన్నారు. అదేవిధంగా మన దేశంలో వ్యవసాయ రంగంలో రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడంతో పాటు రైతులు పండించిన పంట నష్టపోయిన వారికి బీమా ఇవ్వడం జరుగుతుంది అన్నారు.ప్రపంచంలో ఎక్కడలేని విధంగా రైతుని రాజుని చేస్తూ ధరలు పెంచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య, జిల్లా నాయకులు పందుల నరసింహ, పర్ని అంతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు అక్కెనపల్లి సతీష్, పందుల యాదయ్య, ఉపాధ్యక్షులు కొత్త శంకర్, కర్నాటి శేఖర్, బొలుగూరి కృష్ణ,మండల కార్యదర్శి దాం విష్ణు,ఓబిసి మండల అధ్యక్షులు బైక్ కానీ లింగస్వామి, ప్రధాన కార్యదర్శి నెలికంటి రమేష్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఓడిగా స్వామి, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పందుల నరేష్, బూత్ అధ్యక్షులు పోలే వెంకటేశ్వర్లు, పేరుమాల్ల రాము, నందిపాటి శంకర్, బొజ్జ రాములు, నాగేంద్రబాబు, విజయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు బందోబస్తు నడుమ కొప్పోల్ ఆలయ భూముల సర్వే



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం కొప్పోల్ గ్రామంలో దేవాలయ భూములు కబ్జాకు గురైన నేపథ్యంలో సర్వే చేసి హద్దు రాళ్ళు పాతాలని గత కొంత కాలంగా గ్రామ యువకులు పోరాటం చేస్తున్నారు.దీంతో స్పందించిన అధికారులు మంగళవారం ఆలయ భూములకు సర్వే చేపట్టారు. ఎలాంటి వివాదాలు జరగకుండా పోలీసు బందోబస్తు నడుమ చేపట్టిన సర్వే కార్యక్రమంలో సర్వేయర్లు రామ నర్సయ్య, మహేష్, ఎస్ఐ పసుపులేటి మధు, ఆలయ చైర్మన్ అయితగోని పరమేష్ గౌడ్, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలోని గణపవరం రోడ్డు అండర్ పాస్ కింద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బీసీ సంఘం అధ్యక్షుడు చింతకాయల నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం, కోదాడ శాసనసభ్యులు నల్లమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, రిక్షా కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో కాసర్ల కోటయ్య, మాజీ ఎంపీటీసీ ఉప్పుల రజిత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మండవ శ్రీనివాస గౌడ్, ఐఎన్‌టియుసి అధ్యక్షుడు కాసర్ల బోస్, మండవ శ్రీనివాస్, బరకత్ గూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇనుగుర్తి వీరాచారి, వీరభద్రం, మహిళలు, రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

**చిలుకూరు :** చిలుకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఉత్తమ్



పద్మావతి రెడ్డి పుట్టినరోజు వేడుకలు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ సొందు మియా, మాజీ సర్పంచ్ కోడారు బాబు, కొల్లు నాగయ్య అలస కాని వెంకటయ్య అల్సా కాని వెంకటయ్య కొడారు వెంకటేశ్వర్లు శేషగిరిరావు పిల్లుట్ల రమేష్ నారాయణ మణికంఠ చిరంజీవి నరేష్ రఫీ గోవర్ధన్ శంబిరెడ్డి వీరభద్రం రాజశేఖర్ రెడ్డి పి రమేష్ పార్టీ కార్యకర్తలు ముఖ్యులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి ఆయురోగ్యాలతో



ఉండి భవిష్యత్తులో మంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ప్రజలందరికి సేవలందించాలని పలువురు కాంగ్రెస్ నాయకులు ఆకాంక్షించారు. మంగళవారం ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి జన్మదినం సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్‌రావు అధ్యక్షతన అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. భారీ కేక్‌కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు తరువాతే

# స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు తరువాతే స్థానిక సంస్థల ఎన్నిక లు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు 42శాతం అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్లితే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామన్నారు. 42 శాతంకు బీసీ రిజర్వేషన్లు పెంచే విషయంలో ఇంత వరకు ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదన్నారు. వాస్తవంగా రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం ప్రభుత్వానికి ఉందని, కేంద్రంపై తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, 73,74వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243,26 ప్రకారం స్థానిక సంస్థల లోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చిందన్నారు.

# రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం : మార్కెట్ చైర్మన్



వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ నుంచి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వలిగొండ, రామన్నపేట మండలాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భుఖ్య భీమా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రైతుల శ్రేయస్ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా రైతులను రాజును చేయాలనే లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అందులో భాగంగానే రైతు భరోసా కార్యక్రమం ప్రారంభించి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందని సందర్భంగా తెలియజేశారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు లబ్ధిదారులకు అందజేసి ఇండ్లకు ముగ్గులు పోసే కార్యక్రమం కూడా పూర్తి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరన్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు రాబోయే రోజుల్లో కూడా ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చి ప్రజల్లో సంతోషాన్ని చూడాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా అన్నారు అదేవిధంగా రైతు భరోసా కార్యక్రమం ప్రారంభించి 9000 కోట్ల రూపాయలు రైతు ఖాతాలో జమ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు మామిడి నరేందర్ రెడ్డి, నాయకులు కాసుల వెంకన్న గౌడ్, ఉక్కుర్తి స్వామి, రైతులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ డాక్టర్‌కి జీవితకాల సాఫల్య పురస్కారం




నందికొండ, మేజర్‌న్యూస్ : హిల్ కాలనీ నాగార్జునసాగర్‌కు చెందిన డాక్టర్ గారపాటి కిషోర్ రెండు తెలుగు రాష్ట్రాలలో ఉత్తమ సర్జన్‌గా జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. హిల్ కాలనీలో జన్మించిన కిషోర్ పాఠశాల విద్యను స్థానిక ప్రభుత్వ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో పూర్తి చేసి కళాశాల విద్యను స్థానికంగానే ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో పూర్తిచేసి మెడిసన్‌లో మంచి ర్యాంకుతో డాక్టర్ విద్యను పూర్తి చేసి గుంటూరు ప్రభుత్వ ఆసు పత్రిలో సివిల్ సర్జన్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అతని తండ్రి జోజి స్థానికంగా ఒక సాధారణ టైలర్‌గా జీవితాన్ని కొనసాగిస్తూ తమ పిల్లలను ఉత్తములుగా తీర్చిదిద్దడంలో తను చేసిన కృషి అంతా ఇంతా కాదు. గ్రామీణ ప్రాంత రోగులకు మెరుగైన వైద్య సేవ లతో పాటు కార్పొరేట్ స్థాయి శస్త్ర చికిత్సలను చేరువ చేసిన డాక్టర్ గారపాటి కిషోర్ కుమార్ కు ఈ అరుదైన పురస్కారం దక్కింది. లక్షల రూపాయల వ్యయమయ్యే వివిధ రకాల శస్త్ర చికిత్సలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందిస్తున్న జనరల్ సర్జన్ కిషోర్ సేవలను గుర్తించి సుమన్ టీవీ హైద్రాబాద్ వేదికగా నిర్వహించిన వేడుకల్లో డాక్టర్ గారపాటి కిశోర్ అవార్డును అందుకు న్నారు. డాక్టర్ కిషోర్‌కు పురస్కారం దక్కడంతో సహచర వైద్యులు, గ్రామస్థులు ప్రశంసలజల్లు కురిపిస్తున్నారు.

# మన ఊరు మనబడికి దాతల సహకారం ఒక వరం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దోసపాడు పాఠశాలకు దాతల సహకారం అందించడం ఒక వరం. అని ప్రధానోపాధ్యాయులు పిండగ నరసయ్య, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు వెంకన్న అన్నారు. మండల పరిధిలోని యుపిఎస్ దోసపహాడ్ పాఠశాల పూర్వ విద్యార్థి, గ్రామ ఉప సర్పంచ్, వ్యాపారవేత్త, కొండేటి మంజుల జానకి రెడ్డి సన్మాన కార్యక్రమాన్ని ఉద్దేశించి మంగళవారం వారు మాట్లాడారు. పాఠశాల విద్యార్థులకు పదివేల విలువగల క్రీడా సామాగ్రిని అందించిన విషయం తెలిసినదే. ఈరోజు మంజుల జానకి రెడ్డి హైదరాబాదు నుండి తమ గ్రామానికి వచ్చిన సందర్భంగా వారిని పాఠశాల బృందం శాలువా, పూల మాలతో ఘనంగా సత్కరించారు. జానకి రెడ్డి మాట్లాడుతూ తరగతి గదులలో కిటికీల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గద్దల వెంకటరమణ నాగయ్య ఉపాధ్యాయులు కళ్యాణి, విజయ కుమారి, విప్లవ కుమార్, వై.వెంకన్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్, డిఎంహెచ్‌ఓకు అందిన ఫిర్యాదుల పై దర్యాప్తు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్లె దోవకానాల విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంలు మే 28న సూర్యాపేట జిల్లా వైద్యాధికారికి డిఎంహెచ్‌ఓకు, ఏఎన్ఎంలు పలు ఆరోపణతో కూడిన వినతి పత్రం మండల వైద్యాధికారి స్రవంతి పై సమర్పించినారు. పెన్‌పహాడ్ మండల వైద్యాధికారి స్రవంతి సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌కు జూన్ 3 వ తారీఖున ఏఎన్ఎం పై విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, రికార్డులు సరిగా రాయడం లేదని, పలు ఆరోపణలతో కూడిన వినతి పత్రం కలెక్టర్‌కు సమర్పించినారు. ఇరువురి ఫిర్యాదులపై సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూర్యాపేట జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు సూర్యాపేట డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, కోటిరత్నం మంగళవారం దర్యాప్తు చేపట్టినారు. నిధులు దుర్వినియోగం అయినాయి అనే ఆరోపణపై ఎంఎల్‌హెచ్‌పి ద్వారా బ్యాంక్ స్టేట్మెంట్ తీసుకుంటామని నిధుల ఖర్చు విషయంలో తీర్మానం చేసిన పత్రాలను జిరాక్సను తీసుకుంటామని ఇరువురి ఫిర్యాదులలో పలు ఆరోపణలపై పూర్తి విచారణ తర్వాత డిఎంహెచ్వో ద్వారా సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌కు అందజేస్తామని విజిలెన్స్ అధికారుల ద్వారా కూడా దర్యాప్తు జరుగుతుందని ఆమె అన్నారు. డిప్యూటీ డిఎంహెచ్‌ఓ కోటిరత్నం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ జూన్ 16 నుండి జులై 31 వరకు డయోరియా మీద పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శుభ్రత పై పలు సూచనలు ఇవ్వనున్నట్లు. అంగన్వాడీలు ఆశా వర్కర్లు విద్యార్థులకు ఓఆర్ఎస్ పాకిట్లు అందించాలని విద్యార్థులు చేతులు ఎప్పటికప్పుడు కడుక్కోవడంపై అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. బిడ్డకు తల్లిపాలు మాత్రమే శ్రేయస్కరమని ఆరు నెలలు తప్పకుండా తల్లిపాలు ఇవ్వాలని ఆమె సూచించారు. అంగన్వాడీలలో విద్యార్థులకు మంచి పోషక ఆహారాలు అందించాలని మంచి నీటిని పిల్లలు త్రాగేటప్పుడు పలు జాగ్రత్తలతో ఉండాలని ఆమె సూచించారు.

# బ్రిడ్జిని పరిశీలిస్తున్న సీపీఎం బృందం

- లక్షలు వెచ్చించారు... లక్షణంగా వదిలేశారు
- కొత్త బ్రిడ్జిని ఉపయోగంలోకి తీసుకోవాలి
- సీపీఎం బృందం ధర్నా



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ సొమ్మును ఇష్టారాజ్యంగా ఖర్చు పెడుతున్నారని, లక్షలు వెచ్చించి లక్షణంగా బ్రిడ్జిని వదిలేశారని, వెంటనే ప్రజలకు ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సీతారాంపురం-బంగారుగడ్డకు వెళ్లే మార్గంలో రూ.20లక్షలతో ఏర్పాటు చేసిన కొత్త బ్రిడ్జిని సీపీఎం బృందం పరిశీలించి నిరసన వ్యక్తం చేసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం సీతారాపురం, బంగారుగడ్డ ప్రజల సౌకర్యార్థం కోసం బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారని, అందులో రూ. 4లక్షలు ఖర్చు పెట్టి పిల్లర్లు వేశారని గుర్తు చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకుండా ఇన్నాళ్లు వదిలేశారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.20లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు. పాత పిల్లర్లపైనే కొత్తగా స్లాబ్ వేసి బ్రిడ్జిని నిర్మించారని ఆ బ్రిడ్జి కూడా ఎత్తుగా నిర్మించారని ఆరోపించారు. ప్రస్తుతం ఆ బ్రిడ్జిపై రాకపోకల సాగించే విధంగా అప్రోచ్ రోడ్డును ఏర్పాటు చేయలేదన్నారు. దీంతో రాకపోకలు జరగక బ్రిడ్జి నిరూపయోగంగా మారిందన్నారు. బ్రిడ్జి ఎత్తుగా నిర్మించడం వల్ల అప్రోప్‌రోడ్డును ఏర్పాటు చేసినట్లయితే బ్రిడ్జికి ఇరువైపులా సమీపంలో ఉన్న ఇండ్లు మునిగిపోయే అవకాశం ఉందని ఆవేధనవ వ్యక్తం చేశారు. భారీ వర్షాలు కురిసినా, వరదలు వచ్చినా ఇండ్లలో నీరు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఆ ప్రోచ్‌రోడ్డు కోసం రూ.15లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేశారని వెంటనే నిధులు మంజూరు చేసి రోడ్డును ఏర్పాటు చేసి బ్రిడ్జిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. లేనట్లయితే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, టూటౌన్ కార్యదర్శి బావండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు అయూబ్, నాయకులు తిరుపతి రామ్మూర్తి, వాడపల్లి రమేష్, గునగంటి రామచంద్రు, భాస్కర్, షఫి తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా నిరసనగా వ్యక్తం చేయడం కార్మికుల జన్మహక్కు

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ప్రజాస్వామ్యంలో కార్మికులు సాధించుకున్న హక్కులకు భంగం కలిగినప్పుడు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం కార్మికుల జన్మ హక్కు అని ఏఐయూటిసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును కాపాడుకు నేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి మంగళవారం హైదరాబాద్‌లోని కార్మికశాఖ కార్యాలయంలో జరిగే మహాధర్నాలో పాల్గొ నేందుకు బయలుదేరుతున్న ఏఐటియూసి అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో ప్రమాదవశాత్తు సహజ మరణం జరిగినటువంటి కై ్లమ్‌ను భీమా రంగానికి అప్పజెప్పి నిర్వీర్యం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం, కార్మికశాఖ అధికారులు భవన నిర్మాణ కార్మికులకు కార్మికశాఖకు సంబంధం లేకుండా ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టాలని చూస్తున్నారని కార్మికులకు తీరని అన్యాయం జరుగు తుందన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ రంగాలకు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేయడం బాధాకరమన్నారు.ఎలాంటి కారణాలు లేకుండా ప్రభుత్వ భీమా రంగాన్ని అప్పజెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. అరెస్టు అయిన వారిలో ఏఐటియూసి నియోజకవర్గ అధ్యక్షులు ఇందిరాల వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రసాద్, యూనియన్ మండల అధ్యక్షుడు ముడుసు పాపారావు,పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జక్కుల రమణ ఉన్నారు.

# సిపిఐ మండల కార్యదర్శి ఎన్నిక



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : సిపిఐ మండల కార్యదర్శిగా అన్నమైన వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని సిపిఐ నాయకత్వం ప్రకటించింది . సిపిఐ మండల కార్యదర్శిగా వరసగా 7వ సారి ఎన్నిక కావడం జరిగిందన్నారు. పార్టీ అధినాయకత్వం తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నెరవేర్చుతానని నూతన కార్యదర్శిగా ఎన్నికైన అన్నమైన వెంకటేశం తెలిపారు. ఈ సంధర్భంగా జిల్లా కార్యదర్శి గోదె శ్రీరాములు, సహాయ కార్యదర్శి గొలగాని సత్యనారాయణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ప్రజా సమస్యల పట్ల నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు.

## తడిపొడి చెత్త పై వార్డు ప్రజలకు అవగాహన

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా తీసుకున్న వందరోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా తడిపొడి చెత్త వేరుచేయుట, వర్మికంపోస్టుపై వార్డు ప్రజలకు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరిగింది.వార్డులో మున్సిపల్ సిబ్బందితో డ్రై నేజీలు శుభ్రం చేయడంతో పాటు చెత్తను తొలగించి బ్లీచింగ్‌చల్లడం వంటి పనులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడు కోలపూడి యోహాన్ వార్డులో నెలకొన్న పలు సమస్యలను కమిషనర్ దష్టికి తీసుకవెళ్లడంతో స్పందించి సమస్యలన్ని సానుకూలంగా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు అధికారి,ఆర్పీలు,మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశానికి ఈ నెల 19న విద్యార్థుల ఎంపిక పోటీల నిర్వహణ

హుజూర్‌నగ ర్‌రూరల్,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలోని హకీంపేట,కరీంనగర్,ఆదిలాబాద్ స్పోర్ట్స్ పాఠశాలలో 2025 -2026 సంవత్సరానికి గాను 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని,విద్యార్థులకు ఈ నెల 19న పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు ఉన్నత పాఠ శాల నందు ఉదయం 10 గంటలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి సైదానాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 23 నుండి 26 వరకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో ఎంపికైన విద్యార్థులు జూలై 1 నుండి 5 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లోని స్పోర్ట్స్ పాఠశాలల్లో బాలురు,బాలికలకు 20 సీట్లు ఉంటాయని ఎంఈవో తెలిపారు.విద్యార్థులకు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ జంప్, బ్రాడ్ జంప్, 800 మీటర్ల పరుగు, 6గీ10 మీటర్ల షటిల్ ర న్, మెడికల్ బాల్‌త్రో, వర్టికల్ జంప్, ఎత్తు, బరువు ఫిజికల్ పరీక్షలు నిర్వహించనున్నారని ఎంఈవో తెలిపారు. విద్యార్థులు 1-09-2016 నుండి 30-08-2017 మధ్య జన్మించడంతో పాటు 8నుండి 9 ఏళ్ల వయస్సు ఉండాలని, విద్యార్థులు ఆన్‌లైన్‌లో టిజిఎస్ తెలంగాణ.గౌట్.ఇన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని పాఠశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## టియూసిఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ఃఈ నెల 21,22 తేదీలలో నిజామాబాద్‌లో జరుగు టియూసిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని టియూసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో టియూసిఐ మహాసభల పోస్టర్‌ను నాయకులతో కలసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం హుస్సేన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు నల్ల చట్టాలను రద్దు చేసేందుకు ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో టియూసిఐ జిల్లా నాయకులు షేక్ రజాక్, వాస పల్లయ్య, మాతంగి విజయ్,ఉబ్బపల్లి సైదులు, తాళ్లూరు లక్ష్మయ్య, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

# భూసమస్యలపై రైతుల నుండి 175 దరఖాస్తుల స్వీకరణ

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన భూభారతి రెవిన్యూ సదస్సులో భాగంగా పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో వివిధ భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి 175 దరఖాస్తులు స్వీకరించినట్లు మండల తహసీల్దార్ సురగి సైదులు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం వెంకటరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల సందీప్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ కౌన్సిలర్ ర ణపంగ నాగయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి జంగిలి వెంకన్న, డిటీ మౌనిక, ఆర్ఐ నరసయ్య, సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, రాము, రైతులు పాల్గొన్నారు.

## అతిసార నియంత్రణ పక్షోత్సవాల పై అధికారుల టాస్క్‌ఫోర్స్ సమావేశం

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉధృత అతిసార నియంత్రణ కార్యక్రమం గురించి మండల అధికారులు టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతులలో ఉంటుందన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి నీళ్ల వీఅరోచనాలు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ముఖ్యంగా పిల్లల విషయంలో వారికి ప్రత్యేకమైన వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. పెంపుడు జంతువుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పుట్టిన శిశువులకు తల్లిపాలు ఖచ్చితంగా ఇవ్వాలన్నారు.పిల్లలకు చేతుల పరిశుభ్రత గురించి వివరించడం జరుగుతుందన్నారు.45 రోజుల పాటు ప్రతి గ్రామంలో ఆశాల ద్వారా అతిసార వ్యాధి గురించి సర్వే చేయడం జరుగుతుందన్నారు. పిల్లలకు వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వారికి తక్షణమే ఓఆర్ఎస్ ప్యాకెట్స్, జింక్ టాబ్లెట్స్ అందచేయడం జరుగుతుందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి ఆవరణల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, పాత సీసాలు లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో వనజ, తహసీల్ధార్ కవిత, ఎంఈవో చత్రునాయక్, పిహెచ్ఎన్ శారద, సూపర్‌వైజర్ వెంకటరమణ, అంగన్‌వాడి సూపర్‌వైజర్స్, ఏఎన్ఎం కవిత, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని లంబాడి విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు ధరవత్ బాలు నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్‌కు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను అరికట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రజల ప్రాథమిక హక్కు ప్రభుత్వం కనీస బాధ్యత అయిన ఉచిత నాణ్యమైన విద్యను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. అనమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రయివేట్ పాఠశాల యాజమాన్యాలపై విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడే విధంగా ఫిట్‌నెస్ లేకుండా, సేఫ్టీ లేకుండా రోడ్లపైకి విద్యార్థులతో వస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల వాహనాలపై, యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అధిక ధరలకి బుక్స్, స్టేషనరీ అమ్ముతున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యావ్యాపారాన్ని ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి విద్యార్థి సేన జిల్లా అధ్యక్షులు బానోత్ హరీష్ నాయక్, జిల్లా నాయకులు శివ నాయక్, నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైటప్ ః హెల్త్‌షై హాస్పటల్ దృశ్యాలు (17ఎస్ఆర్‌పిటి02, 03)

## హెల్త్‌షై హాస్పటల్ పై చర్యలు తీసుకోవాలి

సూర్యాపేట పట్టణము జమ్మిగడ్డలో గల హెల్త్‌షై హాస్పటల్‌లో షార్ట్‌షర్క్యూట్ అయ్యి పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడి, భవాని నర్సింగ్ హోమ్‌కు చెందిన విద్యార్థులకు పెద్దఎత్తున ప్రమాదం తప్పిందని లంబాడి విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు ధరవత్ బాలు నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఫైర్‌సెఫ్టీ, మౌళిక సదుపాయాలు సరిగ్గాలేని అట్టి హాస్పటల్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు బానోత్ హరీష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ శివ నాయక్‌లతో కలిసి డియంహెచ్‌ఓకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా అంబరాన్ని అంటిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న చంద్రరావు పాండురంగారావు వంగవీటి రామారావు తదితరులు పాల్గొన్నారు



ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న లక్ష్మీనారాయణ రెడ్డి

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి



పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న పారా సీతయ్య



కేక్ కట్ చేస్తున్న ఎర్నేని వెంకటరత్నం బాబు తదితరులు.

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ శాసనసభ్యురాలు అభివృద్ధి ప్రదాత నలమాధ పద్మావతి ఉత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి వాడలో అంబరాన్ని అంటే ఎలా వేడుకలు నిర్వహించారు. కోదాడ పట్టణంలో మాజీ సర్పంచులు ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబుల ఆధ్వర్యంలో పాత శకుంతల థియేటర్ కాంప్లెక్స్ వద్ద పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించారు. భారీ ఎత్తున ఏర్పాటు చేసిన కేకును ఎర్నేని బాబు కట్ చేశారు. అనంతరం అన్నప్రసాదనీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సామినేని ప్రమీల, రావెళ్ల కృష్ణారావు, గద్దె రఘు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తెలంగాణ సరిహద్దుల్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మావతి జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముతవరపు పాండురంగారావులు పాల్గొని కేక్ కట్ చేశారు. కాగా మాజీ సర్పంచ్ పారా సీతయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదినవేడుకల సందర్భంగా పలువురికి వస్త్రాలు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. పిసిసి మెంబర్ మాజీ ఎడమకాలవ చైర్మన్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా 21 వ వార్డు మాజీ కౌన్సిలర్ కట్టే బోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

# ఈ నెల 28న దేవాలయంలో కౌలుదారులతో సమావేశం



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో గల శ్రీ ఆదివరాహా లక్ష్మీనరసింహా వేణుగోపాలస్వామి దేవాలయంలో మంగళవారం దేవస్థాన వ్యవసాయ భూముల కౌలుదారులతో కౌలు పెంపుదలపై సమావేశం నిర్వహించగా కౌలు రైతులు ఎవరూ హాజరు కాకపోవడంతో ఈ నెల 28వ తేదీన కౌలు దారులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ధ ర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య,గంధం అంజయ్య, కోలా కష్ణప్రసాద్, తిపిరిశెట్టి హరీష్‌కుమార్,వేముల నరసింహారావు ,పెనుబెల్లి హనుమంతరావు, మేరిగ కవిత, ఎక్స్ ఆఫీషియో మెంబర్ ముడుంబై హరీష్‌కుమారా చార్యులు, దేవాదాయ ధర్మదాయ మిర్యాలగూడ డివిజన్ ఇన్స్‌పెక్టర్ ఏడుకొండలు, ఆర్ఐ షరీఫ్, ఈవోలు గుజ్జుల కొండారెడ్డి, వెంకట చలపతి, ఎమ్.పి.లక్ష్మణ్ రావు, ఏఎస్ఐ రమేష్, ఆలయ సిబ్బంది కిరణ్,రమేష్, అర్చకులు శ్రీనివాస చార్యులు పాల్గొన్నారు.

# గోసేవకు చేయూతనివ్వండి : బోధానంద గిరి స్వామీజీ







యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సకలదేవతలకు నిలయంగా ప్రజలు అందరూ గోమాతనుపూజిస్తారు. అటువంటిది మూగజీవలకు ఆహారం అందించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆశ్రమ నిర్వహకులకు... దాతల సహకారము లేక మూగ జీవలకు ఆహారం అందించలేక ఆర్థిక ఇబ్బందుల గురవుతున్నామని తమ ఇబ్బందిని తీర్చాలని వేడుకుంటున్న యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట కు సమీపంలో గల బోధానంద ఆశ్రమం బోధనంద స్వామి ఇబ్బంది పై స్పెషల్ స్టోరీ. యాదాద్రిభువనగిరి జిల్లాయాదగిరిగుట్టకు అతి దగ్గరలో మల్లాపురం నుండి సైదాపురం గ్రామానికి వెళ్లే మార్గంలోఉన్న స్వామి బోధానంద గోసేవాశ్రమములో గౌరవ డాక్టరేటు, గోసేవా పునీత అవార్డు, గోల్డ్ స్టార్ అవార్డు గ్రహీత శ్రీ బోధానం దగిరి స్వామి, గత 12ఏళ్లుగా, 50 గోవులతో, గోసేవా ఆశ్రమంను నడిపిస్తున్నా రు. ఇప్పటివరకు చాలా గోవులను, ఎవరైనా రైతు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారికి వ్యవసాయ పనులు చేసుకోవడానికి గోవులను రైతులకు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమయంలో అనేక ఇబ్బందులు పడుతున్నామని, ఆశ్రమానికి అందే సహాయం, వస్తు రూపంలో గాని ధనసహాయం గాని అందడం



లేదని, గోసేవా ఆశ్రమాన్ని, గోవులను సందర్శించడానికి భక్తులు, దాతలు, ముందుకు రావాలని, స్వామీజీ పేర్కొంటున్నారు. ఆశ్రమానికి వచ్చే ఇతరుల నుంచి వచ్చే వనరులు రాక గోవుల పోషణ భారంగా మారిందని, పశు గ్రాసం కొను గోలు చేయలేక పోతున్నామని, ఎవరైనా దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని, పేర్కొంటున్నారు. గోవును పూజిస్తే సకల దేవతలను పూజించినట్లే అని, స్వామీజీ పేర్కొన్నారు. మూగజీవాల ఆకలి తీర్చటానికి ఆకలి దాతలు, గోప్రేమికులు ముందుకు రావాలని కోరుతున్నారు. ఆశ్రమంలో మరోవైపు, అక్కడే ప్రతి నిత్యం, వచ్చే భక్తుల సౌకర్యార్థం నిత్య అన్న ప్రసాద వితరణ జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో, ఆశ్రమ సందర్శనకు భక్తులు తగ్గి దాతలు ఎవరు ముందుకు రాకపోవడంతో, ఆశ్రమంకు వచ్చే నిధులు కూడా రాక అటు గోవుల పోషణకు, ఆకలికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆశ్రమ నిర్వహకులు వాపోతున్నారు. ఎవరైనా దాతలు సాయంతో గడ్డి, పశుగ్రాసం, దాన, పశువులకు కల్పించాలని ఆశ్రమము నడపడానికి ఆర్థిక భారంగా ఉందని దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంటున్నారు. అదేవిధంగా గోసేవ, కాళ భైరవ క్షేత్రం, నాగదేవతలు మానసా దేవి, భద్రకాళి అమ్మవారు, కాలభైరవుడు, దక్షిణామూర్తి స్వామి, దత్తప్రభువు, వారాహి దేవి ఉపఆలయాలు ఉన్నాయి. భక్తులు ఈ క్షేత్రాన్ని దర్శించి భక్తులు వారి వారి పరిహారాలు చేసుకోవాల్సిందిగా కోరుతున్నారు. స్వామి బోధానందగిరి. ముఖ్యముగా గోపంచకము, గోవ్యర్థాల ద్వారా ప్రజల అనారోగ్య సమస్యలను తగ్గించి వైద్య క్రియలు చేపట్టి ఎంతో మందికి మేలు చేస్తున్నాము.

# ఈనెల 30న జరిగే యాదవుల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి



## - డి.రాజారామ్ యాదవ్, బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు

భువనగిరి జిల్లా బ్యూరో

ఈనెల 30న ఇందిరా పార్క్ ధర్నాచౌక్ దగ్గర జరిగే యాదవుల "ఆత్మగౌరవ సభ"ను జయప్రదం చేయాలని ఓయూ జేఏసీ నేత, బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షుడు డి.రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం భువనగిరి పట్టణ కేంద్రంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో రాష్ట్రంలో బీసీల్లోనే అత్యధిక జనాభా కలిగిన యాదవులకు మంత్రి పదవి, నామినేట్ పోస్టులు కేటాయించకపోవడం తీవ్ర అవమానకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతో త్యాగం చేసిన యాదవులకు న్యాయమైన వాటా దక్కాల్సిన అవసరం ఉందని అన్నారు. రాజ్యాలను ఏలిన చరిత్ర, లాలు, ములాయం వారసత్వం కలిగిన యాదవులు పోరాటం చేయకపోతే భవిష్యత్ తరాలకు తీరని అన్యాయం చేసినట్లు అవుతుందని అభిప్రాయపడ్డారు. ఇంత అన్యాయం జరుగుతుంటే యాదవులు మౌనంగా ఉండటం బానిసలతో సమానమని అన్నారు. కాబట్టి మన న్యాయమైన వాటా కోసం ఈనెల 30న ఇందిరాపార్క్ దగ్గర జరిగే "యాదవుల ఆత్మగౌరవ సభ"ను పార్టీలు, సంఘాలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని రాజారాం యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్, తెలంగాణ యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మేకల కృష్ణ యాదవ్, గొర్రె కాపర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దేశబోయిన సూర్య నారాయణ, ఉపాధ్యక్షుడు సురేష్ యాదవ్, యూత్ అధ్యక్షులు రేకల రమేష్ యాదవ్,పట్టణ అధ్యక్షులు మర్రి పాండు యాదవ్, కార్యదర్శి తెల్జూరి శ్రీశైలం యాదవ్, నరాల రాజు యాదవ్, ఎంపీటీసీ ఉడత ఆంజనేయులు యాదవ్, సిద్ధులు యాదవ్, మండల యూత్ అధ్యక్షులు రాసాల లింగస్వామి యాదవ్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి శ్రీరాం శరత్ యాదవ్, తుమ్మేటి శ్రీశైలం యాదవ్, భూషబోయిన రామకృష్ణ యాదవ్, కడారి నరేష్ యాదవ్, మచ్చ రాజు యాదవ్, గొర్ల మల్లేష్ యాదవ్, గుండబోయిన నరసింహ యాదవ్, గొర్ల వెంకటేష్ యాదవ్, మెడబోయిన మల్లేష్ యాదవ్, నవీన్ యాదవ్,అవిశెట్టి మల్లేష్ యాదవ్, కొత్త జాంగిర్ యాదవ్, నరసింహ యాదవ్ తదితర యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రటరీగా కూరెళ్ల విజయ్ కుమార్



నల్గొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రటరీగా నల్గొండ జిల్లా నుండి కూరెళ్ల విజయకుమార్‌ను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు బి.ఎస్.రాంబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సారఫ్ సతీష్ చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామదాసు వెంకటాచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోజు రాఘవాచారి, కార్యనిర్వాహక కార్యదర్శి అనంత రాములుకు, అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నఆల్ బ్యాంక్స్ గోల్డ్ అప్రైజర్స్ అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కూరెళ్ల విజయ్‌కుమార్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు అప్రైజర్స్ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని, బ్యాంకుల అభివృధికి తోడ్పడుతానని, యూనియన్ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

## - ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి

## - ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగే వెంకటేష్




చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడగ. వెంకటేష్ అన్నారు. మంగళవారం చింతపల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి, సమస్యలు తెలుసుకుని అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు టాయిలెట్స్, మరుగుదొడ్లు తరగతి గదులలో ఫ్యాన్స్, లైట్స్, త్రాగునీరు, వంట గదులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న కూడా రాష్ట్రంలో విద్య రంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వ విద్య రంగాన్ని భ్రష్టు పట్టిస్తూ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ కొమ్ము కాస్తుంది అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ బడులలో పేద మధ్య తరగతి విద్యార్థులను చేర్పించాలని ప్రచారాలు ఆర్భాటాలతో చేస్తున్నారు తప్ప ఆచరణలో ముందుకు సాగడం లేదని ఉన్నారు. పూర్తిస్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేక విద్యావ్యవస్థ కుంగుబాటు అవుతుందని తక్షణమే పూర్తి స్థాయిలో మండల విద్యాశాఖ అధికారులను కేటాయించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని, లేదంటే రాబేయే రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రణదీప్, అశోక్, సుందర్, ఆంజనేయులు, అనూష, ప్రమీల, సాయిప్రియ, శారదా, శ్వేత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# 19న రాష్ట్ర దేవాలయ ఉద్యోగుల సమావేశం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఈనెల 19వ తేదీ గురువారం యాదగిరిగుట్టలో రాష్ట్ర దేవాలయ ఉద్యోగుల సమావేశం పెద్ద ఎత్తున నిర్వహించనున్నామని రాష్ట్ర దేవాలయాల ఉద్యోగుల జేఏసీ చైర్మన్ గజ్వేల్ రమేష్ బాబు తెలిపారు. మంగళవారం ఆయన యాదగిరిగుట్టలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర దేవాలయాలలో పనిచేసే ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పై ఈ సమావేశంలో చర్చించి ప్రభుత్వం దృష్టికి, దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళలని ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ తదితర నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. దేవాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసు పదవీ విరమణ, అదేవిధంగా అనారోగ్యంతో ఉన్నటువంటి ఉద్యోగుల యొక్క భాగోవుల గురించి చర్చించడం అన్నారు. ప్రధానంగా ఆయా ఉద్యోగులు సుధీర ప్రాంతాలకు బదిలీ అయిన సందర్భంగా వారు ఆరోగ్యపరంగా ఇతర సమస్యలు ఎదుర్కొంటున్న వాటిపై చర్చించుకుందాం అని తెలిపారు. అదే విధంగా పదవి విరమణకు దగ్గరగా ఉండి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉద్యోగులను తగిన విధంగా ఆదుకునేందుకు వారిని తిరిగి తమ మాతృ దేవాలయాలకు రప్పించేందుకు అవకాశాలపై చర్చించనున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలోని ఆయా దేవాలయాలకు చెందిన ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేవాలయ ఉద్యోగుల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన చెరువును పునరుద్ధరించాలి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ శివారులోని కబ్జాకు గురైన లింగపల్లి చెరువును పునరుద్దించాలని కోరుతూ ఇరుపక్క రైతులు గుణగంటి శ్రీరాములు గౌడ్, గుణగంటి వెంకటయ్య గౌడ్ సోమవారం ఇరిగేషన్ శాఖ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అక్కడ ఉన్న కట్ట మొత్తం లెవెల్ చేసి భూమిని ఆక్రమించుకున్నట్లు ఫిర్యాదు లెటర్‌లో పేర్కొన్నారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కట్టను పునరుద్ధరించాలని వారు ఇరిగేషన్ శాఖ అధికారులకు విన్నవించారు.

# సీసీ రోడ్లను పరిశీలించిన క్వాలిటీ అధికారులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని పాలడుగు, దత్తప్పగూడెం గ్రామాలలో సీసీ రోడ్లను క్వాలిటీ కంట్రోల్ అధికారులు మంగళవారం పరిశీలించారు. పాలడుగు గ్రామంలో సిసి రోడ్డు మధ్యలో గేట్ వాల్ మ్యాన్ వోల్ కవర్ చేయకుండా కాంట్రాక్టర్ వదిలివేయడాన్ని గుర్తించారు. నివేదిక సేకరించారు. ఈ కార్యక్రమంలో డి ఈ మంగులాల్, ఏఈ శ్రీకాంత్ రావు, మల్లేశం బిజెపి మండల అధ్యక్షుడు మధుసూదన్ యాదవ్, గణేష్, సతీష్, ఉపేందర్, వెంకన్న పాల్గొన్నారు.